క్లుప్తంగా

పెద్దమ్మతల్లికి పూజలు

ప్రొద్దుటూరు : మండలంలోని గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డు కాలనీలోని పెద్దమ్మ ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కాయాకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

సీసీ రోడ్డుపై ఫిర్యాదుతో కదలిక

మైదుకూరు : మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం వద్ద వేసిన సీసీ రోడ్డు నాసిరకంగా ఉందంటూ చేసిన ఫిర్యాదుపై పంచాయతీ రాజ్ శాఖ అధికారుల్లో కదలిక వచ్చిందని బీజేపీ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బీపీ ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన రహదారి నుంచి కేవీకే వరకు వేసి సీసీ రోడ్డు కొద్ది రోజులకే నెర్రెలు బారలడంపై లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. లోకాయుక్త ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సీసీ రోడ్డును పరిశీలించి నాణ్యత పరీక్షలపై చర్యలు చేపట్టారని వివరించారు.

ఉచిత వైద్య సేవలు

మైదుకూరు : మండలంలోని జీవీ సత్రంలో ఆదివారం మైదుకూరుకు చెందిన ఎస్ఎల్ఆర్ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన శిబిరంలో వంద మందికి బీపీ, షుగర్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ తదితర రూ.1500 విలువైన పరీక్షలు నిర్వహించినట్లు ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ మూలె రామ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. రోగులకు ఉచితంగా మందులు అందించామన్నారు.

ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు సరైన వసతులు లేకుండానే ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.

గొడవలు చేస్తే కఠిన చర్యలు

రాజుపాళెం : ఏదైనా చిన్న సమస్యకు గొడవలు చేసుకుంటే కఠిన చర్యలుంటాయని ఎస్ఐ ఎం.రాజగోపాల్ అన్నారు. మండలంలోని డి కేటగిరి ఫ్యాక్షన్ గ్రామమైన చిన్నశెట్టిపల్లె గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున నాకాబందీ నిర్వహించారు. ముందుగా ఇళ్లలో, కల్లాలోని గడ్డి వాముల్లో సోదాలు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఫ్యాక్షన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలు ఉన్నాయే తప్ప బాగుపడిన దాఖలాలు లేవన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా జాతర

బి.కోడూరు : స్థానిక లక్ష్మీనరసింహస్వామి, కోదండరామస్వామి, రుక్మిణీ, సత్యభామ వేణుగోపాలస్వామి, పోలేరమ్మ, పోతురాజుల విగ్రహప్రతిష్ట జరిగి 41 రోజు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన జాతరలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ మునిరెడ్డి, ఎంపీటీసీ రామకోటి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ నరసింహారెడ్డిలు ఘనస్వాగతం పలికారు.

ఉచితంగా హోమియో మందుల పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఆచార్ల కాలనీలోని మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఎలక్ట్రో హోమియో వైద్యుడు వద్ద శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి గ్యాస్ ట్రబుల్‌కు సంబంధించిన ఎలక్ట్రోహోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సుబ్రహ్మణ్య ఆచారి, పుల్లయ్య, రమణాచారి, నాగరాజు పాల్గొన్నారు.

• ప్రయాణం.. ప్రకృతిమయం

గాదెగూడూరు నుంచి కూలురుకు వెళ్లే మార్గంలో ప్రయాణం హాయిని గొలిపిస్తుంది. దాదాపు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుకిరువైపులా పచ్చని చెట్లతో సుందరంగా కనిపిస్తుంది. కూలురుకు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి శరత్‌చంద్రారెడ్డి చెట్లను నాటించి, కూలీల ద్వారా రోజూ చెట్లకు నీటిని అందిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ గ్రామానికి వెళుతుంటే ఎంతో హాయిగా ఉంటుంది. ఆ రహదారి గుండా వెళ్లే వారికి ఎంతో చల్లదనాన్ని చేకూర్చుతుందని వాహనదారులు, గ్రామస్తులు పేర్కొన్నారు. మరిన్ని రహదారులకు ఇరువైపులా పచ్చని చెట్లను పెంచితే ప్రయాణం ప్రకృతిమయంగా ఉంటుందని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

– రాజుపాళెం


గాదెగూడూరు నుంచి కూలురుకు వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు

ప్రారంభోత్సవ పనుల పరిశీలన

ప్రొద్దుటూరు : ఈనెల 20న అమృత్ పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం స్థానిక ఆర్ట్స్ కాలేజీలో పైలాన్ ఆవిష్కరణ ఏర్పాట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కమిషనర్ వెంకటరమణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.120 కోట్లతో అమృత్ పథకం ద్వారా మైలవరం జలాశయం నుంచి పైపులైన్ ద్వారా ప్రొద్దుటూరు ప్రజలకు ప్యూరిఫైడ్ తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రొద్దుటూరు ప్రజలకు శాశ్వతంగా మంచి నీటి సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.


పైలాన్ ఏర్పాట్ల పనులను పరిశీలిస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీ నాయకులు పోసా భాస్కర్, భీమునిపల్లి నాగరాజు, కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, ద్వార్శల గురునాథ్ రెడ్డి, రామమోహన్‌రెడ్డి, జాకీర్, చంద్ర, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలపై సదస్సు

మైదుకూరు : విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో సదస్సులు నిర్వహించనున్నట్లు ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ నాయకులు తెలిపారు. మైదుకూరులోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయం వద్ద ఆదివారం స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సులపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. అందుకే పోరాటాలకు సిద్ధపడుతూ, అన్ని ట్రేడ్ యూనియన్లతో స్ట్రగుల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్య


కరపత్రాలను విడుదల చేస్తున్న స్ట్రగుల్ కమిటీ నాయకులు

క్షుడు శ్రీనివాసులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెన్నపూస సుబ్బిరెడ్డి, పొన్న శివయ్య, బ్రహ్మానందరెడ్డి, శివశంకర్, నాయబ్, గురుస్వామి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య, శ్రీనివాసులు, గంగయ్య, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చాపాడు : మండలంలోని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1987–92 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. సమావేశంలో ఎస్ఆర్ఐ ద్వార్శల కొండారెడ్డి మాట్లాడుతూ 31 ఏళ్ల తర్వాత పదో తరగతి స్నేహితులతో మాట్లాడుకోవడం, కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, సంపాదనలో సమాజం కోసం తమ వంతు ఖర్చు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి, పుల్లారెడ్డి, జాన్ సుబ్బరాయుడు, ఆర్గనైజర్ వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీమ సాహిత్యంలో అలుగోగు కథలు చిరస్మరణీయం

జమ్మలమడుగు రూరల్ : రాయలసీమ కథా సాహిత్యరంగంలో దర్పణం శ్రీనివాస్ రచించిన అలుగోగు కథలు చిరస్థాయిగా, చిరస్మరణీయంగా నిలబడతాయని ప్రముఖ కథా రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేంపల్లె షరీఫ్ తెలిపారు. ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో గడియారం సాహితీపీఠం అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో దర్పణం శ్రీనివాస్ రచించిన అలుగోగు కథలు పుస్తకావిష్కరణ నిర్వహించారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు ప్రసంగించారు. గడియారం సాహితీ పీఠం కార్యదర్శి గణపతి, పెన్షనర్ల


దర్పణం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గడియారం సాహితీపీఠం సభ్యులు

సంఘం గౌరవాధ్యక్షుడు పొన్నారి దస్తగిరి, గురుకుమార్ విద్యాశాఖాధికారులు పరమేశ్వరయ్య, చౌడయ్యలు దర్పణం శ్రీనివాస్‌ను గడియారం సాహితీ పీఠం వారు ఘనంగా సన్మానించారు.

నేడు జగనన్న సురక్ష

అట్లూరు : మండల పరిధిలోని మాడపూరు సచివాలయ ఆవరణలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తారని సచివాలయాల మండల కన్వీనరు మణ్యం మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

దువ్వూరు : మండల కేంద్రమైన దువ్వూరు సచివాలయం–1లో సోమవారం ఉదయం 10 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ బాబు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కలసపాడు : మండలంలోని మహానందిపల్లె గ్రామ సచివాలయం ఆవరణలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్‌బీ, సర్పంచ్ దేవసాని శ్రీనివాసులరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారికి అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని పెద్దగురువలూరు గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులను అందిస్తామన్నారు. కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు మొక్కల పంపిణీ

బి.కోడూరు : మండలంలోని కాసానగరం వద్ద గల కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్ఆర్‌హెచ్ఆర్సీ ట్రస్టు ఆధ్వర్యంలో మరియు బయోడైవర్సిటీ బోర్డు సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు మెంబర్ గంటరామమోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

నేడు కాలువపల్లెలో స్పందన

గోపవరం : మండలంలోని కాలువపల్లె సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ హరినారాయణ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు హాజరు కావాలన్నారు. అలాగే సచివాలయం పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సేవకు సలాం



కరోనా కష్ట కాలంలో అండగా..

కరోనా కష్టకాలంలో గ్రామ పంచాయతీకి అండగా నిలిచాడు వైఎస్సార్ జిల్లా రాజుపాళెం మండలంలోని కుమ్మరపల్లె గ్రామ వలంటీరు వివేక్. తన సొంత ఖర్చుతో కుమ్మరపల్లె, వెల్లాల గ్రామస్తులకు కూరగాయలను పంపిణీ చేశాడు. కరోనా కాలంలో బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో కూరగాయలు ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. తన 50 ఇళ్ల పరిధిలో ప్రభుత్వ పథకాలను సకాలంలో చెప్పి చేరవేస్తున్నాడు. విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన కుటుంబానికి రూ.5 లక్షలు బీమా వచ్చేందుకు కృషి చేశాడు. అలాగే ఆపదలో ఉన్న వారికి ఎనిమిది సార్లు రక్తదానం చేశాడు. వలంటీరు చేసిన సేవల పట్ల పలువురు వివేక్‌ను శభాష్ అంటూ ప్రశంసించారు.

– రాజుపాళెం


కుమ్మరపల్లెలో కూరగాయలను పంపిణీ చేస్తున్న వలంటీరు వివేక్

కరోనా కాలంలో వలంటీరు ఆదుకున్నాడు



కరోనా కాలంలో వలంటీరు వివేకానంద ఉచితంగా కూరగాయలను పంపిణీ చేశాడు. కరోనా వ్యాక్సిన్ వేయించడంలో, ఏవైనా ప్రభుత్వ పథకాలు వచ్చాయని సమాచారం చెబుతుండేవాడు. అప్పట్లో రెండు గ్రామాల్లో కూరగాయలను పంపిణీ చేసి ప్రజలను ఆదుకున్నాడు.

– రూతమ్మ, కుమ్మరపల్లె, రాజుపాళెం మండలం

అత్యవసర సమయంలోనూ అండగా..



ప్రొద్దుటూరు ఆర్ట్స్‌కళాశాల రోడ్డు వలంటీరుగా విధులు నిర్వహిస్తున్న దర్శనం శివకుమార్ తన పరిధిలోని కుటుంబాలకు ఉత్తమ సేవలు అందిస్తున్నాడు. వెంకాల కుళ్లాయి రెడ్డి అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో అతడికి డయాలసిస్ పేషంట్లకు అందించే రూ.10 వేలు పింఛను మంజూరు అయ్యేలా చూశాడు. కుళ్లాయి రెడ్డి అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతుండగా వలంటీరు శివకుమార్ స్వయంగా వెళ్లి అతడికి పింఛను అందచేశాడు.

– ప్రొద్దుటూరు కల్చరల్

కుటుంబసభ్యుడిలా వలంటీరు సేవలు

నేను కిడ్నీవ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం తిరుపతి స్విమ్స్‌లో చేరా. వలంటీరు శివకుమార్ తిరుపతికి వచ్చి పింఛను అందించాడు. ఆ డబ్బు చికిత్స కోసం ఎంతో ఉపయోగపడింది. ఆ సమయంలో వలంటీరు చేసిన మేలు మరచిపోలేను. అతడు మాకు కుటుంబ సభ్యుడిలా సేవలందిస్తున్నాడు.



– వెంకాల కుళ్లాయిరెడ్డి, ప్రొద్దుటూరు

చౌడేశ్వరి జయంతికి ఆలయాలు ముస్తాబు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని చౌడేశ్వరిదేవి ఆలయాల్లో చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రామేశ్వరం మోరీల వద్ద ఉన్న చౌడేశ్వరి దేవాలయం, ఆర్టీపీపీ రోడ్డులోని అష్టభుజ మహాచౌడేశ్వరిదేవి, వసంతపేట, సుబ్బిరెడ్డికొట్టాల, పప్పుల బజార్, వినాయకనగర్, విజయనగరం వీధిలతోపాటు పట్టణంలోని అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాల్లో ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. పలు ఆలయాల్లో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాంగపేట నుంచి మేధర వీధిలోని రామలింగ చౌడేశ్వరిదేవి అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి చీర, సారె సమర్పణ, మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం, సాయంత్రం 7 గంటలకు సహస్రదీపాలంకరణ సేవ చేయనున్నారు. కార్యక్ర


రామేశ్వరం చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు

మంలో భక్తులు పాల్గొనాలని ఆలయ నిర్వహణ కమిటీ, ది ప్రొద్దుటూరు దేవాంగ సంక్షేమ సంఘం వారు కోరారు. అమ్మవారి జయంతి సందర్భంగా చలువపందిళ్లను ఏర్పాటు చేశారు. చౌడేశ్వరి జయంతిని ప్రతి చౌడేశ్వరిదేవి ఆలయంలో ఘనంగా నిర్వహించాలని తొగటవీర క్షత్రియ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఖాజీపేట : చట్ట విరుద్ధంగా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. నాకా బందీలో భాగంగా నాగసానిపల్లెలో ఆదివారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. నాగసానిపల్లె కూడలిలో ఎర్రచందనం స్మగ్లర్లు, అలాగే పలు కేసుల్లో ఉన్న నిందితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణానికి అందరూ సహకరించాలని కోరారు. ఎలాంటి అలజడులకు కారణం కాకూడదని హెచ్చరించారు. అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ఎర్రచందనం అక్రమరవాణా నేరం అన్నారు.

జీవ ఎరువులపై అవగాహన

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టివారిపల్లెలో ఆదివారం వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జీవ ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐకార్) 95వ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఎస్‌బీ, అజోస్ పిరిలిల్లమ్, ట్రికోడెర్మావిరిడి వాడకంపై రైతులకు కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.హర్షిత, డాక్టర్ ఎస్.ఫిరోజ్ హుస్సేన్, డాక్టర్ ఎస్.లావణ్య పాల్గొన్నారు.


జీవ ఎరువులపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు